నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 8 ఏప్రిల్ 2025 పేజీలు 9

# ఎల్బీనగర్‌లో పర్యటించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

▶▶ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు ▶▶ పాల్గొన్న ఎంపి ఈటెల, ఎమ్మెల్యే దేవిరెడ్డి, ఎమ్మెల్సీలు, కార్పోరేటర్లు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలో సోమవారం రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఎల్బీనగర్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో 110 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అందులో భాగంగా వనస్థలిపురం డివిజన్‌లో 15 కోట్ల 7 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను స్తానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని క్రిష్టియన్ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిదులు, రాగుల వెంకటేవ్వర్‌రెడ్డి అభిమానులను కార్పోరేటర్ రాగుల మంత్రి శ్రీధర్ బాబుకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రతి ఒక్కరిని పలకరించి కరచాలనం శేశారు. అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం, దయానంద్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కార్పోరేటర్‌లు రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, నవజీవన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మ యాదవ్, బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, కుంచ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లండి

▶▶ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
▶▶ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ విజయం
▶▶ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మాధవరం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎండగట్టాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కృష్ణారావు సూచించారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి సంబంధించి కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ మధు, బాలరాజు, కురుమయ్య సహా 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ నాయకుడు గిరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారికి పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అప్పుడే ప్రజలు నాయకుల వెంట ఉంటారని అన్నారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ...

మిగతా 2లో

## బన్సీలాల్‌పేటలోని కట్టెలమండిలో
## చలివేంద్రం - డా కోట నీలిమ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సనతనగర్ నియోజకవర్గం లోని, బన్సీలాల్ పేట్ డివిజన్, కట్టెలమండిలో శ్రీ సౌరవ్ మరియు అన్షు జైస్వాల్, వారి తండ్రిగారైన కీ.శే. శ్రీ రాధేశ్యామ్ జైస్వాల్ గారి స్మృత్యార్థం చలివేంద్ర కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సనతనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ డా. కోటా నీలిమ ముఖ్య అతిధిగా హాజరై, ప్రారంభించారు. ఈ చలివేంద్ర కేంద్రం ముఖ్య ఉద్దేశం ప్రజలకు మంచి శుద్ధమైన తాగు నీరు అందించడమేనని, దానాల్లోకెల్లా జలదానం శ్రేష్టమైనదని డా.నీలిమ అన్నారు. మండుటెండలలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందుకువచ్చిన సౌరవ్, అన్షులను ఈ సందర్భంగా కొనియాడుతూ వారి తండ్రి పేరు చిరస్మరణీయమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పెట్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాలనీలో..రూ 1 కోటి 70 లక్షలతో
# బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభం

బాక్స్ డ్రైనేజీ నిర్మాణంతో వరద, డ్రైనేజీ నీటి సమస్యలకు చెక్ : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బాక్స్ డ్రైనేజీ నిర్మాణంతో వరద, డ్రైనేజీ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించినట్లేనని మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్‌తో కలిసి మౌలాలి ఆర్టీసీ కాలనీలో 1 కోటి 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే బాక్స్ డ్రైనేజీ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో

### ఆర్టీసీ కాలనీలో..రూ 1 కోటి 70 లక్షలతో

# బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ...అభివృద్ధి పనులను నాణ్యత ప్రమా ణాలతో త్వరగా పూర్తి చేయాలని కోరారు. సాధ్యమైనంత వరకూ వర్షాకాలం రాక ముం దే ఈ పనులు పూర్తి చేస్తే, ఈ ఏడాది లోతట్టు ప్రాంతాలు ప్రజలకు వరదముంపు సమస్య తీరినట్టేనని అన్నారు. మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల అభ్యర్ధన మేరకు గత సంవత్సరం హనుమా న్ నగర్ నుండి బండ చెరువు వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణ ప్రతిపాదనలు తయారు చేసి పంపామని తెలిపారు. వర్షం పడిన 2,3 రోజుల వరకు మౌలాలి గుట్టపై నుంచి వచ్చే వర్షపు నీళ్లు తమ ఇళ్ళ ముందు నుంచే వెళ్ళ డమే కాకుండా, ఇళ్లలోకి చేరేవని, బాక్స్ డ్రైనేజి నిర్మాణంతో ఇక ఈ సమస్యకు చెక్ పడినట్లేనని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి పి ఈఈ మాధవి, డిఈ సందీప్, ఏఈ వశిష్ఠ, జి. హెచ్ ఎంసి ఏఈ మధురిమ, తెలంగాణ ఉద్యమ కారులు, బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు మోనార్ భాగ్యానంద్ రావు, డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, మహ్మద్ ఉస్మాన్, సీనియర్ నాయకులు అమీనుద్దీన్,ఇబ్రహీం, ఆదినారాయణ ముది రాజ్,వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, హబీబుద్దీన్, సాబేర్, అజయ్ గౌడ్, రాందాసు నాగరాజు, జానీ,నవాబ్, అలీమ్,మల్కాజి గిరి బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ శివగౌడ్,లింగారావు, శ్రీనివాస్ యాదవ్, నటరాజ్, ఖుద్దుస్, వంశీ రెడ్డి, పృథ్వి,మధుసూదన్ చారి, రమణ, బండ మహేష్, బుల్లెట్ సాయి,శశికళ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వైఫల్యాలను

# ప్రజల్లోకి తీసుకెళ్లండి

**మొదటిపేజీ తరువాయి...** కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల్లో ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని అన్నారు. అదేవిధంగా ఇందిరానగర్ కాలనీ ఒకప్పుడు ఎలా ఉండిందో.. ఇప్పుడు ఎలా ఉందో కళ్ళ ముందు కనిపిస్తుందని దీనంతటికి కారణం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి అని అన్నారు.. రోడ్లు, డ్రైనేజ్ విద్యుత్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు నేడు ఎక్కడ ఇబ్బంది లేకుండా ఆయన ఆధ్వర్యంలోనే కాలనీని అభివృద్ధి చేశారని అన్నారు . అంతేకాకుండా... అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఆదుకున్నారని.. నేడు జరుగుతున్న కాంగ్రెస్ పరిపాలన తీరు చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అందుకే అభివృద్ధికి పట్టం కట్టాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

### మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో

### ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ రెండవ సమావేశం సోమవారం జూబ్లీహిల్స్‌లోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కమిటీ ప్రధానంగా ఎస్. ఈ. ఈ. ఈ. పి. సి. సర్వే విధానాన్ని సమగ్రంగా సమీక్షించింది. కమిటీ సర్వే నిర్వహించిన క్రమబద్ధమైన విధానం ప్రక్రియను అభినందించింది. తెలంగాణ ప్రభుత్వంనిర్వహించిన ఎస్.ఈఈఈపిసి-2024 సర్వే స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక కీలక మైలు రాయిగా నిలుస్తుందని,ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా,దేశానికికూడా ఒక నూతన సామాజీక న్యాయ నమూనాకు తగిన దారిని చూపుతుందన్నారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి జయేష్ రంజన్, వైస్ చైర్మన్ కంచ ఐలయ్య,కన్వీనర్ ప్రవీణ్‌చక్రవర్తి, ప్రొ. శాంతసిన్హా,డా. సుఖదేవ్ థోరట్, నికిల్ డే,ప్రొ. హిమాన్షులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా వేంకటేశ్వర కాలనీలో

### శ్రీసీతారాముల కళ్యాణోత్సవ సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని వేంకటేశ్వరకాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికవద్ద కాలనీ అధ్యక్షులు పి. రాంబాబుగౌడ్, ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీలక్ష్మి ప్రసన్న రాంమోహన్‌గౌడ్, కాలనీవాసులు తిరుపతి,లక్ష్మయ్య,శ్రీను,రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మణచారి,జంగయ్య,గిరి,మల్లయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవాన్ని ఎంతో భక్తితో తిలకించారు. అనంతరం భక్తులందరికి తీర్థ,ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పుస్తకావిష్కరణ..



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :నేల తడుముతూనే పుస్తకావిష్కరణ సభకు కందుకూరి శ్రీరాములు సభాధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథి డా. నందిని సిధారెడ్డి కవిత్వ పుస్తకావిష్కరణ చేశారు. ఆయన గుండెల్లి ఇస్తారి వినమ్రత గల కవి అన్నారు. పల్లె సంబంధాలు కలిగి కవిత్వం రాశాడు. పల్లెలో మనిషితనం మధ్య పెరిగిన కవి కావటం వలన పల్లె వాసనలు ఈ పుస్తకంలో ఉన్నాయి. పల్లె ప్రజలు ఇష్టపడే ముచ్చట గురించి తెలిసినవాడు కావడం వలన పల్లె ప్రజల మనస్తత్వాన్ని పట్టుకున్నాడు. నేలతడమటమంటే జీవితాన్ని తడవడం. హృదయాలను తాకటం మనుషులను ప్రేమించటం మట్టిని ప్రేమించడం అందువలన ఈ పుస్తకంలో గల కవిత్వం అంతా మనిషి తో గల సంబంధం అని అన్నాడు. సభలో ఆత్మీయత అతిథి నాళేశ్వరం శంకరం ఇస్తారి రాసిన కవిత్వంలో గల లోతు పాతులను గురించి మాట్లాడాడు. ఇస్తారిలో కవిత్వం రాయదగినంత వస్తువు విస్తృతి ఉన్నది. ఆయన తండ్రి మీద రాసిన కవిత ఎంతో ఆత్మీయతతో కూడుకొని ఉన్నది. రైతుల మీద ఊరి మీద తల్లిదండ్రులపై కరోనా పైన వైద్యవృత్తి పైన ఆయన కవిత్వం రాశాడు. మానవీయ సంబంధాలు కలిగి ఉండటం మార్మికత కలిగి ఉండటం ముఖ్య లక్షణాలు అయిఉన్నాయి. సారన్యత ఈ పుస్తకంలో ఉన్నది అన్నాడు.

రూప్ కుమార్ డబ్బీకార్ మాట్లాడుతూ ఇస్తారి రాసిన కవితలలో సూటిగా చెప్పటం ఉన్నది. భావగర్భంగా చెప్పటం ఉన్నది .ఎప్పటికప్పుడు మంచి చెడులు అర్థం చేసుకుంటూ సాధనతో రాసే కవిత్వం నిలబడుతుంది అన్నాడు. ప్రముఖ రచయిత్రి కొండపల్లి నిహారిణి మాట్లాడుతూ, ఇస్తారి సమాజంలో ఉన్న పలు విషయాలను వస్తువుగా స్వీకరించి కవిత్వం రాశాడు. అందులో స్త్రీల గురించి రాసిన కవితలు ఉన్నాయి. ఆ కవితలు స్త్రీల దుఃఖ పరిస్థితులను తెలుపుతాయి. కవి సమ్మేళనంలో క్రమం తప్పకుండా కవిత్వం చదివే కవి ఇతడు అందువలన కవిత్వం క్రమంగా పదునెత్తుతున్నది అని చెప్పారు. ప్రముఖ కవయిత్రి ధూళిపాళ అరుణ పుస్తకంలో ఉన్న పలు కవితలను పరిచయం చేశారు. కవిత్వం చదువుతుంటే ముచ్చట పెడుతున్నట్టుగా ఉంటుంది చాలా సరళమైన పదాలతో రాసిన మంచి కవిత్వం నేల తడుముతూనే అని చెప్పారు. కందుకూరి శ్రీరాములు మాట్లాడుతూ గుండెల్లి ఇస్తారి కవిత్వాన్ని ప్రేమించిన కవి అన్నాడు. కష్టపడి పైకి వచ్చిన కవి, హై స్కూల్ విద్యా అభ్యసిస్తున్నప్పటి నుండి కవిత్వం రాస్తున్నాడు అయితే కవిత్వాన్ని సాన పెట్టుకోవడం మాత్రం ఈ దశలోనే జరిగింది అన్నాడు. తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు నిర్వహిస్తున్న సోమవారం కవి సమ్మేళనంలో రెగ్యులర్గా పాల్గొనటం,సాధన చేయటం,సాహిత్య సమావేశాలలో పాల్గొని కొత్త విషయాలని తెలుసుకోవడం ఈ మూడు విషయాల వలన అనతి కాలంలోనే మంచి కవిగా రాణించాడు. అయితే ఇవాళ మనిషిని స్థాపించటం కోసం కవిత్వం రాయాలి విలువలు స్థాపించడం కోసం కవిత్వం రాయాలి అని డా. బెల్లంకొండ సంపత్ కుమార్ మాట్లాడారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల వార్షిక క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గత నెల 5 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అందర్నీ అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ అనిత 2024బి 25 ఏడాదికి సంబంధించిన క్రీడా నివేదికను చదివి వినిపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు ఇందిరా, నాగేంద్ర, అపర్ణ, విద్యా సమన్వయకర్త నరసింహ, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ సంక్షేమ సంఘం నూతన

### అధ్యక్షులుగా బైరపాక జేసుదాస్ చక్రవర్తి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాదిగ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా బైరపాక జేసుదాస్ చక్రవర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాలాజీనగర్‌లోని దళిత భవన్‌లో సోమవారం సమావేశం నిర్వహించి సంఘం కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా మొగిలిపాక పర్శరామ్, ఉపాధ్యక్షులుగా పులిపాక తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా వెంపటి భాస్కర్, గౌరవ సలహాదారులుగా గండి నర్సయ్య, బిర్రు యాకస్వామి, బూడిద వెంకటేష్, ఆనందాస్ ప్రకాష్, ఐలన్న, కృష్ణ, సహాయ కార్యదర్శిగా కొయ్యడ వెంకటేష్, ఆర్గనైజర్లుగా మహంకాలి బిక్షపతి, కలకొల్ల రమేష్, కార్యనిర్వహక సభ్యులుగా ఇలాకాంతు చింత పరమేష్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులుగా బైరపాక జేసుదాస్ చక్రవరి మాట్లాడుతూ....మాదిగ కులస్థుల అభివృద్ధికి శక్తివంచన మెరకు కృషి చేస్తానన్నారు. దళిత భవనం పైఅంతస్థు నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయిస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న కులపెద్దలందరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### బీజేఎంసీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన నాయకులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కోరారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలో సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు పూలపల్లి కృష్ణారెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, నార్సింగి మార్కెట్ కమిటీ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాసులుతో కలిసి ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని వివరించారు.

## జై బాపు- జై భీమ్- జై సంవిధాన్‌లో భాగస్వాములు కావాలి : నర్సారెడ్డి భూపతిరెడ్డి




దుండిగల్ మేజర్ న్యూస్ : జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు- జై భీమ్- జై సంవిధాన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నర్సారెడ్డి భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,128 డివిజన్ (చింతల్) అధ్యక్షులు పండరి అధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఉజ్మ శాకీర్, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికే తన మొదటి ప్రాధాన్యం అని, స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

### కెపిహెచ్బి కాలనీలో ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కెపిహెచ్బి డివిజన్ 4 పేస్ లో డివిజన్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు హాజరై జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న స్థాపించిన భారతీయ జనతా పార్టీ దేశంలోనే అతిపెద్ద జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, వాజపేయి, అద్వానీ వంటి మహనీయులు చూపిన మార్గంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా దేశం కోసం, ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్న బిజెపి కార్యకర్తలు, అభిమానులు మద్దతుదారులు ఉండడం నిజంగా గర్వించదగ్గ విషయమని గుర్తు చేసుకున్నారు . దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల కలలను బీజేపీ సాకారం చేసిందని, యువత ఆకాంక్షలను నెరవేర్చగల ఏకైక పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ బిజెపి నినాదానమని, నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచ దేశాలు సైతం మోది నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ రేవతి, డివిజన్ మహిళా మోర్చా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, సీనియర్ నాయకులు రవి, స్వర్ణ గారు, శిరీష రెడ్డి, పిడుగు శ్రీనివాస్, నరసింహులు, గాంధీ రాజు, యాది రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10న ఎస్ఎఫ్‌సి కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

### సిఐ శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్





వనస్థలిపురం,మేజర్ న్యూస్: మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతు వన స్థలిపురం సి.ఐ సిహెచ్. శ్రీనివాసులు ను కలిసిన శంకర్ ఆహ్వాన పత్రిక అందజేశారు.

## బీఆర్ఎస్ నాయకుడు బొల్లా సుమిత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మారావు జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని మేడిబావి వారాసిగూడా బీఆర్ఎస్ నాయకుడు బొల్లా సుమిత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మారావు జన్మదినం సందర్భంగా తన నివాసంలో కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఉదయం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని పలు శ్రీసీతారాముల దేవాలయాలను బి.జె.పి. గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ సందర్శించి, శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దేవర వంశీని ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్:శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఆగాపురానుంచి బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు,యువకులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



చందానగర్,మేజర్ న్యూస్ : తారానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల వైద్యుడు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు, బ్రష్ లు అందజేసిన అనంతరం మాట్లాడుతూ " పిల్లలు ఎక్కువగా దంతక్షయం, దంతాల కోత, చిగుళ్ళ ఇన్ ఫెక్షన్, సూక్ష్మ క్రిములు లేదా బాక్టీరియా వలన దంతవ్యాధుల బారిన పడుతుంటారు. దీనికి కారణాలు చక్కెర అధికంగా ఉన్న ఆహారము తీసుకోవడం వలన, అధిక వేడి లేదా చల్లని పానీయాలు తీసుకోవడం వలన, దంతాలను సరిగా శుభ్రపరచక పోవడం మొదలైనవి. ప్రతి ఒక్కరూ ఉదయము, సాయంత్రము తప్పనిసరిగా రెండు పూటలా బ్రష్ చేసుకోవాలి. ఆహారం తిన్న వెంటనే నీటితో నోటిని పుక్కిలించి దంతాలను సంరక్షించుకోవాలి " అని తెలిపారు.అనంతరం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యనియమాలు సక్రమంగా పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చని అన్నారు.మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి మరేమీలేదన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరో గ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### గాంధీనగర్‌లో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణం






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మహత్మ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహం కాళి దేవాలయం వద్ద శ్రీ రామనవమి వేడు కను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ, సంప్రదాయబద్ధంగా శ్రీ సీతారాముల కల్యా ణం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హజరైనారు.ఈ సందర్భంగా ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో తీర్ధ ప్రసాదాలు పంపి ణీ, అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్య క్రమంలో మహాత్మాగాంధీ నగర్ వెల్ఫేర్ అసో సియేషన్ అధ్యక్షుడు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, బాలస్వామి, గంప రమేష్ గుప్తా, గున్నా ల ప్రవీణ్ గౌడ్, సాధిక్, రేషన్ డీలర్ వెంకటేష్ గుప్తా, గండికోట రమేశ్, కాశప్ప, వేణుచారి, ఏ.రవికుమార్ ముదిరాజ్, సతీష్ రావు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారులను గత ప్రభుత్వాలు గుర్తించలేదు

- ప్రజా పాలన ప్రభుత్వం గుర్తించి అక్కున చేర్చుకోవాలి
- తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించాలి
- ఉద్యమ కారుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి
- ప్రజా పార్టీ అధ్యక్షులు డా. దాసరి అజయ్‌కుమర్ యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వాలు గుర్తించ లేదని, ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి అక్కున చేర్చుకోవాలని ప్రజా పార్టీ అధ్యక్షులు డా. దాసరి అజయ్‌కుమార్ యాదవ్ కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, అవసరాలను గుర్తించి పోరాడిన తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నిర్మించాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు బెల్లి కృష్ణను సోమవారం డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి యోగ క్షేమాలు అడిగి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డా. దాసరి అజయ్ ుక ుమ ార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాదన కోసం బెల్లి లలిత కుటుంబం చేసిన త్యాగం మరువ లేనిదని, ఉద్యమ సమయంలో వారి కుటుంబం అనేక నిర్భంధాలు ఎదుర్కొన్నదని, అందులో భాగంగానే తెలంగాణ ఉద్యమ నేత బెల్లి కృష్ణన్న అనారోగ్యానికి గురయ్యారన్నారు. అనారోగ్యానికి గురైన బెల్లి కృష్ణన్నను తెలంగాణ ప్రభుత్వం ఆదుకొని ఆ కుటుంబాన్ని అక్కున చేర్చుకోవాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లి కృష్ణను పరామర్శించిన వారిలో డా. దాసరి అజయ్‌కుమార్‌యాదవ్, కడారి కాశీం యాదవ్, మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.



# అభివృద్ధిలో పోటీపడు నీచ- రాజకీయాలకు స్వస్తి పలుకు

- రాజకీయంలో గెలుపు ఓటములు సహజం
- రాజకీయ వ్యభిచారి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- 15 మాసాలలో ఎల్బీనగర్లో కనీవిని ఎరుగని అభివృద్ధి
- టీపీసీసీ క్యాంపియన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్






కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా 110 కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం హస్తినాపురం డివిజన్ జడ్పీ రోడ్ లో స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు దేంది శశిధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో టిపిసిసి క్యాంపియన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబును ఎల్బీనగర్ నియోజకవర్గం సందర్శించాలని కోరడంతో సమయం లేకపోయినా కొంత సమయాన్ని కేటాయించి అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాలుపంచుకున్నారని అన్నారు. సమయ భావంతో మంత్రి ఇక్కడి వరకు రాలేకపోయారని సభను ఉద్దేశించి చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సాధ్యపడని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 మాసాలలో అభివృద్ధి కి చిరునామాగా ఎల్బీనగర్ మారిందనటంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధినీ అడ్డుకోవడంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సిద్ధ హస్తుడని ఆరోపించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు గెలిపించిన పాపానికి అభివృద్ధికి సహకరించి నీచ రాజకీయాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. రాజకీయంలో గెలుపు ఓటములు సహజమని, ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను పరిష్కరించిన వారి నిజమైన రాజకీయ వారసులుగా మిగులుతారని అన్నారు. నాడు సైకిలు నేడు కోట్ల ఆస్తులు గుర్తు చేసుకుంటే అతని ప్రజాసేవ ఇట్టే అర్థమవుతుందని అన్నారు. నాకు రాజకీయ వారసులు ఎవరూ లేరు .. కార్యకర్తలే నా వారసులన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ అధిష్టానం ఒప్పించి తెలంగాణ ఏర్పాటు కోసం పోరాటం చేశానని తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర , నీ చరిత్ర ఏందనీ ? సుధీర్ రెడ్డి నీ ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో నేను పోరాటం చేస్తుంటే.. ఎక్కడ కబ్జాలు చేద్దామా అని చెరువులు, కుంటల చుట్టూ సుధీర్ రెడ్డి తిరిగాడనీ ఆరోపించారు. కార్యకర్తలను అనగతొక్కావు. ఒక్కడినైనా కార్పొరేట్ గా గెలిపించుకోలేని వాడు నియోజకవర్గాన్ని ఏమి అభివృద్ధి చేస్తాడని అన్నారు. బిజెపి కార్పొరేటర్లు కూడా ఈరోజు అభివృద్ధి కి బాగా నిధులు వస్తున్నాయని మంత్రి ముందు సంతోషం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు ఇస్తూ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కి సహకరిస్తుందన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గం పై సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ప్రేమ ఉంది. కొడంగల్ మాదిరిగానే ఎల్బీనగర్ను అభివృద్ధి చేయడానికి ఆయన నిధులు ఇస్తున్నారనీ తెలిపారు.జిహెచ్ఎంసి నిధులు గతంలో కేసీఆర్ కాలేశ్వరం కోసం ఖర్చు పెడితే.. తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇక్కడి అభివృద్ధికే జిహెచ్ఎంసి నిధులు విడుదల చేస్తుందన్నారు.నీవు మోసం చేసిన తీరుతో ఎల్బీనగర్లో కాంగ్రెస్ కార్యకర్తలు కసితో ఉన్నారు.

వారే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టుకుని ఈరోజు మంత్రి శ్రీధర్ బాబు కార్యక్రమాలను విజయవంతం చేశారనీ పేర్కొన్నారు.రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిలో కలిసి వస్తే ఎవరినైనా స్వాగతిస్తాం అన్నారు.

నందనవనంలో వాంబే గృహాలను సుధీర్ రెడ్డి అనుచరులు కబ్జా చేశారు. అక్రమంగా ఉన్న వారిని అక్కడి నుంచి పంపించి లబ్ధిదారులకు అందిస్తామన్నారు.సోదరి హస్తినాపురం కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి , ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి , సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ , కాంగ్రెస్ నేతలు జక్కిడి ప్రభాకర్ రెడ్డి , ముద్దగొని రామ్మోహన్ గౌడ్ , వజీర్ ప్రకాష్ గౌడ్, గజ్జి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , దేరింగ్ల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా శిక్షణా తరగతులు ప్రారంభం

## పార్కులలో ప్రచార కార్యక్రమం చేపట్టిన జాగృతి






వనస్థలిపురం,మేజర్న్యూస్ః శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగా శిక్షణా తరగతులు వనస్థలిపురం ప్రశాంత్నగర్లో ఉన్నటువంటి శ్రీ కనకదుర్గా దేవి దేవాలయ ప్రాంగణం వేదికగా ఏప్రిల్ 9వ తేదీ బుధవారం నుండి ప్రతి రోజు ఉదయం 5.30 గంటల నుండి 7 గంటల వరకు, సాయంత్రం 6 నుండి 7.30 గంటల వరకు 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ యోగా శిక్షణా తరగతుల ప్రచార కార్యక్రమాలను వనస్థలిపురంలోని పార్కులలో జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ అధ్యక్షతన గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుంది. యోగా సేవా రత్న స్వధర్మయోగి అవార్డు గ్రహీత ఇస్మాయిల్ గురూజీ గత 20 సంవత్సరాలుగా ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలలో యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తూ దానిలో భాగంగానే వనస్థలిపురం లో నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణలో వ్యాయామాలు, ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం, ఫైథాలజిన్ నేర్పించడం జరుగుతుందని ఇస్మాయిల్ గురూజీ తెలిపారు. శిక్షణలో భాగంగా అమృత ఆహారం అందిస్తున్నామని, 14 సంవత్తసరాల నుంచి 70 సంవత్సరాల వయస్సువరకు అందరు పాల్గొనవచ్చని కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలిపారు. జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం మనిషి తీసుకునే గాలి, నీరు, ఆహారం అన్ని కలుషితమైన తరుణంలో యోగా సాధన ఒక్కటే ప్రతి వ్యక్తిని కాపాడగలదని తెలుపుతూ ఈ శిక్షణలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఒక ఉన్నతమైన కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు చేయూతనందిస్తున్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి దేవాలయం కమిటి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యోగ శిక్షణలో పాల్గొనదలచినవారు 9603256572 ఫోన్ నెంబర్లో సంప్రదించాలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొలిశెట్టి సంజయ్కుమార్, యోగా గురువు నరేందర్, పి. శ్రీనివాస్, అల్లాడి పరమేష్, గంగం శివశంకర్, డాక్టర్ శూలపాణి, ప్రబాకర్, రామచంద్రరావు, శ్రీ రంగనాథ్, యాదా రామలింగేశ్వర్రావు, శ్రీనివాసులు, అజయ్, వి. ధూరయ్య, నందకిషోర్, మల్లికార్జున్, రవీందర్రెడ్డి, సాయి, మోహన్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తా : కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్



కా్రపా:మేజర్ న్యూస్ :మీర్పెట్ హెచ్బీ కాలనీ డివిజన్ పరిధిలో నెలకొన్న త్రాగునీటి సమస్యను త్వరలో శాశ్వతంగా పరిస్కరిస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ తెలిపారు. సోమవారం మంచినీటి సరఫరా సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని మంగాపురం వెంకటేశ్వర స్వామీ ఆలయం, రాజీవ్ నగర్, కృష్ణానగర్, ఇంద్రనగర్ లలో వేసవి కాల దృష్ట్యా మెరుగైన మంచినీటి సరఫరా కోసం మరి కొన్ని జంక్షన్ల ఏర్పాటు కాలనీలలో మంచినీరు సరఫరా మరియు డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో చర్చించారు. అనంతరం కొన్నీ ప్రాంతాల్లో త్రాగునీటిలో కలుషిత నీరు వస్తుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, ఏఈ వేణుగోపాల్, హెచ్ బీ కాలనీల అధ్యక్షులు శివరాం ప్రసాద్ వెంకటాచారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

## సీతారాంబాగ్ దేవాలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం సీతారాంబాగ్లోని చారిత్రాత్మకమైన దేవాలయంలో శ్రీసీతారాముల కళ్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని శ్రీసీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఈ కళ్యాణ ఉత్సవానికి విచ్చేసిన ఉత్తర్ప్రదేశ్ రాష్ట్రం గోవర్ధన్ పీఠ్ నుంచి అనంతశ్రీ విభూతిత్ శ్రీ ఆధోక్షాజానింద్ దేవ్ తీర్థ్జీ మహరాజ్కూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి అధ్యక్షులు భగవంత్రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్ రాఠి, ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, కరోడిమల్,శ్రీరామ్ వ్యాస్,మహేందర్ వ్యాస్,నర్సింహ,కె.వెంకటేష్, ఆలయ కమిటీ నిర్వాకులుకల్సి ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. అనంతరం భాగ్యనగర్ శ్రీరామ నవమి శోభయాత్ర ఆధ్వర్యంలో సీతారాంబాగ్నుంచి పురవీధులగుండా సుల్తాన్బజార్లోని హనుమాన్ వ్యాయామశాలకు చేరింది. ఈ శోభయాత్రలో పెద్ద సంఖ్యలో యువకులు, మహిళలు తరలివచ్చి జై శ్రీరామ్ అంటూ పెద్ద ఏత్తున నినాదాలు చేశారు.

## శ్రీరామ నవమి శోభాయాత్ర రూట్ను పోలీసు అధికారులతో పర్యవేక్షించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః శ్రీరామ నవమి శోభయాత్రను పురస్కరించుకుని ఆదివారం ఉదయం నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ప్రత్యేకంగా బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్లోగల ఐసిసిసి బిల్డింగ్లో కమాండ్ కంట్రోల్నుంచి శ్రీరామ శోభయాత్రను నగర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి ప్రత్యేకంగా సమీక్షించి ,కమాండ్ కంట్రోల్ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం నగర అదనపు పోలీసు కమీషనర్ విక్రమ్సింగ్ మాన్,ట్రాఫిక్ నగర జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్,ఈస్ట్,సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి.లు బి. బాలస్వామి, జి.చంద్రమోహన్,ఏ.సి.పి.లు వెంకట్రెడ్డి,శంకర్,స్థానిక ఇన్స్పెక్టర్లతోకల్సి శ్రీరామ నవమి శోభయాత్ర రూట్ను పర్యవేక్షించి,శాంతిభద్రతలను పర్యవేక్షించారు.శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు నిర్వాహకులు,స్థానిక ప్రజలు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

## బౌద్ధనగర్ లో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు పుట్టిన రోజు వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శాసన సభ్యులు, పద్మారావు గౌడ్ పుట్టినరోజు వేడుకలను బౌద్ధనగర్ లోని జీహెచ్ఎంసి ఫంక్షన్ హాల్లో కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంది నారాయణ, రాజేశ్ యాదవ్, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ సిబ్బందిని వేధిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో :అసత్య ఆరోపణలతో పిర్యాదులు చేస్తు అధికారులను తప్పు దోవ పట్టిస్తు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తుల నుండి కాపాడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ (బీఎంఈయూ) యూనియన్ ప్రతినిధులు వినతి పత్రం రాసారు. దాని ప్రతిని సోమవారం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీ శ్రీదర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవికిరణ్ కు అందచేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో ముప్పిడి నవీన్ కుమార్ అనే వ్యక్తి దళిత చేతన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పైన పిర్యాదులు చేయడం, వారు మనోవేదనకు గురికావడం మా దృష్టికి రావడంతో యూనియన్ తరపున పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఐతే పరిశీలనలో నవీన్ అనే వ్యక్తి ఆధార రహిత ఆరోపణలు చేయడమే కాకుండా వేదింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తేలిందని పేర్కొన్నారు. అంతే కాకుండా జీహెచ్ఎంసి విభాగం అధికారులు, సిబ్బంది యొక్క పరువుకు భంగం కలిగే విధంగా చేస్తున్నాడని తేలిందని చెప్పారు. దళిత చేతన సంఘం అధ్యక్షుడిగా చెప్పుకుంటూ భవన నిర్మాణ దారుల వద్దకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేయడం లేదంటే సదరు భవనంపైన అసత్య ఆరోపణలతో పిర్యాదు చేయడం పరిపాటిగా మారింది. అసత్య ఆరోపణలని తెలవడంతో అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజావాణిలో సైతం పిర్యాదు చేయడం పరిపాటిగా మారిందని చెప్పారు. ఇలాగే భావన నిర్మాణ దారులను బెదిరించడంతో పలు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అవ్వడంతో పాటు జైల్ కు కూడా వెళ్ళడం జరిగిందని విచారణలో బహిర్గతమయ్యిందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఈ వ్యవహారం మరింత శృతించిందని వివరించారు. మా యూనియన్ అవినీతిని, బాధ్యతారాహిత్యన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదు, పనిలో పారదర్శకతతో వ్యవహరించాలని ఎల్లప్పుడూ జాగృతం చేస్తూ ఉంటాము. అదే సమయంలో వారికి ఎలాంటి హాని జరిగినా ఉపేక్షించే పరిస్తితి ఉండదు. అందుకే వారి పై వచ్చిన ఆరోపణలపై అంతర్గతంగా విచారణ జరిపిన తరువాతే సమావేశంలో తీర్మానం చేసి ఈ యొక్క వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. నవీన్ తోపాటు మరి కొంతమంది కూడా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. జీహెచ్ఎంసీ పరువుకు భంగం కలిగించే వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.

# బీసీ నేత బత్తుల సిద్దేశ్వర ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన బీసీ సంఘాల నేతలు

### బీసీ నేత దీక్షకు వివిధ బీసీ సంఘాల సంఘీభావం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఢిల్లీలోని తెలంగాణ భవనంలో గత ఏడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్న బీసీ నేత బత్తుల సిద్ధిశ్వర్ పటేల్ కు వివిధ బీసీ సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నేషనల్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు ఆళ్ళ రామకృష్ణ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ కిరణ్ కుమార్ గౌడ్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ లతో కలిసి ఆళ్ల రామకృష్ణ మాట్లాడారు. దేశవ్యాప్త జన గణనలో కుల గణన చేపట్టాలని, తెలంగాణ బీసీ రిజర్వేషన్లను తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో పెట్టి రాజ్యాంగ రక్షణ కల్పించాలనే, ప్రధాన డిమాండ్లతో భక్తుల సిద్దేశ్వర నిరాహార దీక్ష చేపట్టడం గొప్ప పరిణామం అని అన్నారు. తన ఏడు రోజుల దీక్ష కారణంగా ఆరోగ్యం క్షీణిస్తున్న,. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం గర్హనీయమని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం జంతర్ మంతర్ లో జరిగిన ధర్నాలో సైతం భక్తుల సిద్దేశ్వరుని అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని వీడి ఆయన దీక్షను విరమింపజేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లపై బలమైన హామీ ఇవ్వాలని వారు కోరారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి, పార్లమెంటులో ఎందుకు ఆమోదించదని ప్రశ్నించారు. బిజెపి రెండు నాలుకల ధోరణి వీడి బీసీలకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకుంటే తమ డిమాండ్లపై ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు నగేష్ ,భూషణ్ ,మధు, భూపాల్, గంగాధర్, నందు, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విపంచి పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ వారి సౌజన్యంతో విపంచి ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారములు 2025 రవీంద్ర భారతి ఆరిటోరియంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నము రెండు గంటల వరకు శ్రీ అనుముల శ్రీనివాస్ చైర్మన్ విపంచి ఫౌండేషన్ సభాధ్యక్షతన ఘనంగా జరిగినవి. ముఖ్య అతిథి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కవి విమర్శకులు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్, విశిష్ట అతిథి డాక్టర్ మామిడి హరికృష్ణ సంచాలకులు భాషా సాంస్కృతిక శాఖ హైదరాబాద్,డాక్టర్ నామోజు బాలా చారి కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ,గౌరవ అతిధి శ్రీ అభినయ శ్రీనివాస్ సినీ గేయ రచయిత ,ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ ఎన్ శ్రీనివాసాచారి తెలంగాణ ఉద్యమకారులు అధ్యక్షులు తెలంగాణ వికాస సమితి రంగారెడ్డి జిల్లా,

ఆత్మీయ అతిథులు శ్రీ అందోజు నాగభూషణం విపంచి ఫౌండేషన్ ,డాక్టర్ వలుపదాస్ ఆనంద్ విపంచి ఫౌండేషన్, శ్రీ తంగెళ్లపల్లి కనకాచారి అధ్యక్షులు కామండయ్యాస్ ,శ్రీ కూరెళ్ళ నరసింహ చారి మున్నగు ప్రముఖులు విచ్చేశారు.

పురస్కార గ్రహీతలను , ప్రేక్షకులను ఉద్దేశిస్తూ నిర్వాహకులు అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా చాలా పారదర్శకంగా, సూక్ష్మంగా పరిశీలించి వెతకి వెతకి నిస్వార్థంగా సేవ చేస్తున్న వాళ్లనీ సంప్రదించి, వాళ్ళని గౌరవించడం మా అదృష్టంగా భావిస్తూ దేశానికి రాష్ట్రానికి బాధ్యతగల పౌరులను తయారు చేయాలన్నది మా లక్ష్యం అని , ప్రతి ఊరిలో గ్రంథాలయాలు ఉండాలని ఆ ప్రయత్నంలో చాలా ముందుకు వెళ్ళాము , అవార్డులతో బాధ్యత పెరుగుతుంది అని అన్నారు, ఏనుగు నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ సామాజిక సేవ సాహిత్య సేవ ఒకదానికి ఒకటి అనుసంధానం కలిగి ఉంటుందని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు నడవాలని కోరుకుంటున్నట్టు పురస్కార గ్రహీతలను అభినందిస్తు నిబద్ధతతో మెలగాలి అని అన్నారు.సామాజిక సేవలో కొండపి శ్రీ వెంకట గణేష్ బాబుకు శ్రీ %జ%విశ్వావసు నామ ఉగాది పురస్కారం 2024 ఎంపిక చేయడం జరిగింది గత మూడు దశాబ్దాలకు సొంత నెలసరి జీతంతో పలు రంగాలలో చేస్తున్న నిస్వార్థ సేవకు గాను ఎంపిక చేయడం జరిగింది. గణేష్ బాబు మాట్లాడుతూ తన తల్లిదండ్రులుకు ,స్నేహితులుకు, 22/7 సొల్యూషన్స్ కు, తను ప్రేమించే వారికి ,తనను ప్రేమించే వారికి , తనను ద్వేషించే వారికి, కుటుంబ సభ్యులకు, తనను ఎంపిక చేసిన విపంచి ఫౌండేషన్ నిర్వాహకులకు , ఎంపిక కమిటీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతూ రోజు రోజుకి మరింత బాధ్యత పెరుగుతుంది మా తల్లిదండ్రులు చెప్పినట్టు మానవుడు సంఘజీవి, గురజాడ వారు చెప్పినట్టు పొరుగు వాడికి తోడ్పడవోయి సొంత లాభం మానుకో అనే సూక్తుల సారాంశంతో, నేను అదే విధంగా మరింత కష్టపడి సమాజానికి ఉపయోగపడాలని ఆ పరమాత్మను శక్తిని ఇవ్వమని కోరుకుంటున్నాను అని అన్నారు.

# వేసవికాలంలో బాటసారుల దాహార్తి చలివేంద్రాలు దోహదపడతాయి ఎర్రబెల్లి సతీష్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వేసవికాలంలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థల మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా భాగ్యనగర్ సమితి సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని సతీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ సమితి సభ్యులు అందరూ కలిసి సమిష్ఠిగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో భాగంగా భాగ్య నగర్ సమితి అద్వర్యంలో పలు ప్రత్యేక సేవా కార్యక్రమాలు చేయబోతున్నట్లు సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సమితి కన్వీనర్ వాసుదేవ రెడ్డి, భాగ్య నగర ర్ సమితి సభ్యులు తదితరులుభాగ్యనగర్ సమితి కన్వీనర్ వాసుదేవ రెడ్డి, భాగ్య నగర ర్ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా ఆ కుటుంబం దేశం సుభిక్షంగా ఉంటుందని డాక్టర్ ఛాయాదేవి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాందేవ్ రావు హాస్పటల్లో సోమవారం తల్లి పిల్లల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో గైనెకలజీ , పెడియట్రిక్ , మామోగ్రఫీ ( రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్ పి వి వాక్సినేషన్, జిఆర్ బి ఎస్, పాప్ స్మియర్ పరీక్షలను నిర్వహించారు. ఈ క్యాంపులో 60 మంది చిన్న పిల్లలకు 40 మంది పెద్దలకు హెచ్ పి వి వాక్సిన్ ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంగా భవాని దివ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో పిల్లలు ఆరోగ్యం గా ఉండాలని ఉచిత హెచ్ పి వి వాక్సినేషన్ ఇవ్వడం ద్వారా పిల్లలకు సర్వైకల్ ఇతర క్యాన్సర్ ని నివారించవచ్చు అని తెలిపారు ఇలాంటి కార్యక్రమాన్ని రాందేవ్ రావు హాస్పిటల్ చేయడం ఆనందం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం విక్రందేవ్ రావు, మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి , అపర్ణ రావ్, హాస్పిటల్ ఎండి డాక్టర్ కె. కమలాకర్ పాల్గొన్నారు.



కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం యొక్క అనుబంధాలయమైన శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం ముందు రేకుల షెడ్డు ను కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో కురుమయ్యగారి కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు , కురుమయ్య గారి నర్సింగ్ రావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు ఇతర గ్రామ పెద్దలు, మాజీ దేవస్థాన చైర్మన్లు, భక్తులు అందరూ పాల్గొన్నారు.



వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజు నగర్ కాలనీ వాసులు అల్లూరి వెంకటపతి రాజు సతీమణి అల్లూరి సుభద్రమ్మ స్వర్గస్తుల య్యారు. సోమవారం వారి స్వగృహంలో జరిగిన సంతప సభ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# వనస్థలిపురం శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో అంగరంగ వైభవంగా నవమి వేడుకలు

### వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మిట్టా రామ్మోహన్ దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమాలలో ఆలయ కమిటి వైస్ చైర్మన్ మిట్టా రామ్మోహన్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాములోరి కళ్యాణాన్ని తిలకించి పులకించి పోయారని ఈ సందర్భంగా ఆలయ వైస్ చైర్మన్ మిట్టా రామ్మోహన్ తెలిపారు. వేడుకలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయన్నారు. ఆదివారం జరిగిన క ళ్యాణ వేడుకల అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారుగా మూడు వేల మంది భక్తులు పాల్గొన్నట్లు మిట్టా తెలిపారు. ఉత్సవాల సందర్భంగా విశేషంగా హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్‌లు మిట్టా రామ్మోహన్, కంచి కృష్ణమోహన్, కార్యదర్శి డా. ప్రభాకర్, టి. లక్ష్మారావు, ఎల్. బాలేశ్వర్ ల ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మిట్టా రామ్మోహన్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహావీర్ భగవాన్ జన్మ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సుక్ సాగర్, ప్రేమ్ సాగర్ అపార్ట్మెంట్ వాసులు, శ్రీ సంకేశ్వర్ భక్తి ఏవంసేవా మండల్ సభ్యులు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ వైద్య శిబిరాన్ని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. విద్య సహాయంతో పాటు వైద్య సహాయం కూడా సమాజాన్ని మనుషులను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిర నిర్వాహకులను అభినందించారు.

## సిధారెడ్డి కి సత్కారం..



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :జయమిత్ర సాహితీ సంస్థ ఆధ్వర్యం లో కవి నందిని సిధారెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో నాలెశ్వరం శంకరం అనుమాండ్ల భూమయ్య చెన్న కేశవ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తెలంగాణ ఉద్యమానికి సిధారెడ్డి లో ఉందని నాళేశ్వరం పేర్కొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలి

### సీతాఫలమండి లో జర్మలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫలమండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యం గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యంగౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారిందని, తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఏప్రిల్ 13వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసే జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, టి.యు.జె.ఏసి సెక్రటరీ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, చికోటి శ్రీనివాస్, మహేందర్, మున్నూరు చందు, యశ్వంత్ (నాని) మద్దెర్ల కిరణ్, గిరి గౌడ్, మాణిక్యం, ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు వేదిక డోలక్ యాదగిరి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ఆదివారం విజయనగర్‌కాలనీలోని మహిళా మండలి భవనంలోగల జన్మభూమి మహిళా మండలి టైలరింగ్ సెంటర్‌లో ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి ప్రత్యేకంగా శ్రీసీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అందరికి తీర్థ,ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం స్వరూపారాణి మాట్లాడుతూ నేటి పాలకులు శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకుని పరిపాలనను కొనసాగించాలని,శ్రీరామచంద్రుడు గొప్ప మహాపురుషుడుఅని, ఆయన తన పాలనలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వచ్ఛమైన పరిపాలనను కొనసాగించారని,నేటి పాలకులుమాత్రం అధికారంలోకి రాకముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత అంధుకు భిన్నంగా వ్యవహరిస్తూ,ప్రజా ధనాన్ని కొల్లగొట్టడం,ప్రజలను ముప్పుతిప్పలకు గురిచేయడం,కబ్జాలకు పాల్పడడం వారినైజంగా మారిందని ఆమె ఘటుగా విమర్శించారు. శ్రీరాముడి పరిపాలనలో ప్రజలు ఎంతో సుఖ,సంతోషాలతో వర్ధిల్లేవారని,నేటి పాలనలో మాత్రం అంతా రౌడీలు,గూండాలు,భూకబ్జాదారులు,అవినీతిపరులు రాజ్యం ఏలుతున్నారని, దేశంలో ,లంచగొండితనం, బంధుప్రీతి, కులం,మతం, వర్గం,వివిధ పార్టీల ముసుగులో భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన కొనసాగడం ఎంతో దురదృష్టకరమని ఆమె ఆవేదనను వ్యక్తంచేశారు.

# రూ.4లక్షల విలువైన 103 క్వింటాళ్ళ సబ్సిడి బియ్యాన్ని పట్టుకున్న నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅక్రమంగా సబ్సిడి బియ్యాన్ని తరలిస్తున్న ఓ నిందితుడిని నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు,సివిల్ సప్లయ్ అధికారులుకల్సి దాడులు నిర్వహించి, అతనివద్దనుంచి రూ.4లక్షల విలువైన 103 క్వింటాళ్ళ సబ్సిడి బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....బోరబండ ఇందిరానగర్‌కు చెందిన మహ్మద్ యూసుఫ్(45),చంద్రాయణ్‌గుట్టకు చెందిన వికార్,అలీమ్‌లుకల్సి సబ్సిడి బియ్యంను తక్కువ ధరకు ప్రజలనుంచి కొనుగోలుచేసి,వాటిని అధిక ధరకు అమ్ముతుంటారు. వాస్తవానికి మహ్మద్ యూసుఫ్ డి.సి.ఎం. డ్రైవర్ కావడంతో,అతను సబ్సిడి బియ్యంను డి.సి.ఎం.లో మహరాష్ట్రకు తరలించి,అధిక ధరకు అమ్మేవాడని ఆయన తెలిపారు. పరారీ అయిన వికార్,అలీమ్‌లు కార్డు హోల్డర్లనుంచి తక్కువ ధరకు కొనుగోలుచేసి,ఈ బియ్యంను మహ్మద్ యూసుఫ్‌కు అందజేసేవారని ఆయన చెప్పారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులకు చంద్రాయణ్‌గుట్టలోని విజయ దయాగ్నోస్టిక్ సెంటర్ ప్రాంతంలో మహ్మద్ యూసుఫ్ డి.సి.ఎం.లో 103 క్వింటాళ్ళ సబ్సిడి బియ్యాన్ని తరలిస్తున్నట్లు తగిన సమాచారం లభించడంతో, సివిల్ సర్కిల్-2 అధికారులు,యాకుత్‌పురా,చంద్రాయణ్‌గుట్ట పోలీసులుకల్సి దాడిచేసి, డి.సి.ఎం.లో నున్న 103 క్వింటాళ్ళ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘువేంద్ర,ఎస్.ఐ.లు ఎం.మహేష్,కె. నర్సింహులు,,జి. ఆంజనేయులు,ఎన్. నవీన్,యాకుత్‌పురా పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన నగర టాస్క్‌ఫోర్స్ సౌత్ ఈస్ట్ పోలీసులు




సిటీబ్యూరో,వేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సౌత్-ఈస్ట్ పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి మూడు లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....ధూల్‌పేట్ మఛిలీపురకు చెందిన విక్కీ సింగ్ (38),అప్పర్ ధూల్‌పేట్‌కు చెందిన వి. రాకేష్ (39),గోషామహల్ చాక్నావాడికి చెందిన బి. సందీప్ (26)లుకల్సి ఐ.పి.ఎల్.క్రికెట్ మ్యాచ్‌పై బెట్టింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, దాడి నిర్వహించి, ముగ్గురిని అరెస్టుచేసి,వారివద్దనుంచి ఆరు సెల్‌ఫోన్లు,సామ్‌సంగ్ టి.వి.రూ.1,04,400ల నగదు డబ్బులను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని మంగళ్‌హాట్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. తెలిపారు.ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,ఎస్.ఐ.లు ఎస్.కె. కవిఉద్దీన్,పి.సాయిరాం,ఎం.మధు జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హుల్లందరూ దరఖాస్తు చేసుకోవాలి :ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుక వాలని సంతోష్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబిసి, ఈబిసి యువత రాజీవ్ యువ వికాసం కింద స్వయం ఉపాధి పొందేందుకు అధికారులందరు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్రృతంగా తీసుకువెళ్లాలని, రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు సంతోష్. ఈ పథకం కింద అన్ని కార్పొరే షన్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిందని సంతోష్ తెలిపారు.

## శ్రీరామ నవమి శోభయాత్రలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా విధులు నిర్వహించిన బేగంబజార్ విద్యుత్ సెక్షన్ సిబ్బంది



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి శోభయాత్రను పురస్కరించుకుని సిటీ సౌత్ సర్కిల్ ఎస్.ఈ. సోమిరెడ్డి ఆదేశాలమేరకు బేగంబజార్ డివిజన్ డివిజనల్ ఇంజినీర్ ఫర్హత్ అలీ పర్యవేక్షణలో ఆదివారం బేగంబజార్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీర్ పబ్బతి కళ్యాణి ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బందికల్సి శ్రీరామ నవమి శోభయాత్రలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం కలుగకుండా తమవంతు విధులు నిర్వహించారు. శ్రీరామ నవమి శోభయాత్రలో ప్రత్యేకంగా విధులు నిర్వహించిన వారిలో సెక్షన్ సిబ్బంది నేతావత్ నర్సింహ్మా నాయక్,కె.బాలకృష్ణ,జి. వాచ్యా నాయక్,రాజేష్ ప్రసాద్,ఎం.గణేష్,ఏ.మల్లారెడ్డి, మధు,శ్రీధర్‌రెడ్డి, నాగయ్య, భానుప్రసాద్, పాష,హబీబ్,ఆంజనేయులు,దుర్గా ప్రసాద్,కాంట్రాక్టర్ నజీర్‌లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న గిరిజన శక్తి రాజ్యాంగ రక్షణ ర్యాలీ

## గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు డా.వెంకటేష్ చౌహాన్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఏప్రిల్ 14న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ రక్షణ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ వెల్లడించారు. సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ర్యాలీ బషీర్ బాగ్ చౌరస్తా లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ 125 అడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు సాయంత్రం వేళలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు అలాగే ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు కళాకారులతో భారీ ఎత్తున జరుపనున్నట్లు చెప్పారు. నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేద అణగారిన, గిరిజన దళిత బహుజన వర్గాలకు భవిష్యత్తులో రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గిరిజనుల భాషలను గుర్తించకుండా అవమానిస్తుందని ఎన్నో ఏళ్ల నుంచి బంజారా భాష "గోర్ భోలి"ని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్న పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు ఈ ర్యాలీ కి వచ్చే ప్రతి ఒక్కరు గౌరవప్రదమైన సూటు, కోటు వేసుకొని,రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రావాలని కోరారు. ముఖ్య అతిథి గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 12 ఏళ్ల అయినా, బిజెపి ప్రభుత్వం చెప్పిన నల్లధనం పేదల ఎకౌంట్లోకి రాలేదని ఎద్దేవా చేశారు ప్రైవేట్ సెక్టార్లో రిజర్వేషన్ ఇవ్వకుండా కుట్ర చేస్తుందని, నేడూ మోడీ అంబానీ ,అదానీలకు వత్తాసు పలుకుతూ దేశాన్ని మొత్తం ప్రైవేట్ సెక్టార్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో గిరిజన హక్కుల కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు కార్తీక్ నాయక్, భరత్, హైదరాబాద్ ఇంచార్జ్ చిరంజీవి నాయక్,మున్నా నాయక్, శంకర్ నాయక్, శ్రీమన్ నాయక్, హెచ్ సి యు విద్యార్థి నాయకుడు ప్రవీణ్ నాయక్, శివా చౌహాన్, శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ కి మద్దతుగా తెలంగాణ ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐతరాజు అభేందర్ ,దళిత్ యూత్ ఫోర్స్ అధ్యక్షులు కొండ్రపల్లి రమేష్, ప్రైవేట్ ఉద్యోగులు సంఘం సందీప్ , నరేందర్, బి. సి. నాయకులు వేమూలూరి అనిల్ చారి మద్దతు ప్రకటించారు. గిరిజన నాయకులు తరుణ్. నిఖిల్. భరత్.ఉమేష్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 16న కేఎస్ పీపీ పట్టభద్రుల దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని ఏప్రిల్ 16న (బుధవారం) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో నిర్వహించనున్నారు. పబ్లిక్ పాలసీ స్నాతకోత్తర (పీజీ) డిగ్రీని పూర్తిచేసిన దాదాపు 30 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా పట్టాలను ప్రదానం చేయనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు హాజరు కానున్నారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్, ఉపకులపతి ఎర్రోల్ డిసౌజా, గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, కేఎస్ పీపీ డీన్, రాయబారి సయ్యద్ అక్బరుద్దీన్, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొననున్నారు. ఈ చిరస్మరణీయ సందర్భం గ్రాడ్యుయేషన్ విద్యార్థుల కృషి, అంకితభావాన్ని గుర్తించడమే కాకుండా, ప్రగతిశీల, సమ్మిళిత సమాజాన్ని రూపొందించడంలో ప్రజా విధానం యొక్క కీలక పాత్రను కూడా నొక్కి చెబుతుంది. పాలనలో నాయకులను ప్రోత్సహించాలనే తన లక్ష్యాన్ని కేఎస్ పీపీ కొనసాగిస్తున్నందున, ఈ కార్యక్రమం ప్రజాక్షేత్రంలో అర్థవంతమైన మార్పు ను నడిపించడానికి భవిష్యత్ సహచరులకు ప్రేరణగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.

# బూత్ స్థాయిలో పార్టీని అభివృద్ధి చెయ్యాలి

## -నేషన్ ఫస్ట్- పార్టీ సెకండ్ - సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు సాగాలి -బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:బూత్ స్థాయిలో పార్టీని అభివృద్ధి చెయ్యమని, కార్యకర్తలే పార్టీ కి బలం అని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పలు డివిజన్లో పార్టీ జెండా ఆవిష్కరించారు. శ్రీ నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంత లక్ష్మి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమం లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి బీజేపీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. 1980 ఏప్రిల్ 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందని,నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్– పార్టీ సెకండ్ – సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్ళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ, పార్టీ 2 ఎంపీ సీట్లతో ప్రారంభమై, నేడు 15 రాష్ట్రాలలో అధికారంలో ఉన్నామంటే అది కోట్లలాది మంది కార్యకర్తలే కారణమని తెలిపారు. పార్టీకోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు, కార్యకర్తలందరినీ స్మరణ చేసుకుంటూ, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ గా అవతరింప చేసి, అత్యధిక పార్టీ సభ్యులు కలిగిన భారతీయ జనతా పార్టీ




అని అన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలందరికీ పేరుపేరునా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ కార్యక్రమాలు చెయ్యడం లో శ్రీ నగర్ కాలనీ డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంత లక్ష్మి చేస్తున్న కృషిని దీపక్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర, జిల్లా, పార్లమెంటరీ పార్టీ, అసెంబ్లీ, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నడక, వ్యాయామాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వ్యాయాయం,నడక చేయడం వల్ల తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మరియు సామాజిక కార్యకర్త తయిబా తస్మీన్ అన్నారు. సోమవారం పాతబస్తీ అలియాబాద్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ వ్యాధులపై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి గుండె సమస్యలు కిడ్నీ సమస్యలు మహిళలకు గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని ఉదాహరణలతో వివరించారు, వాటిని అరికట్టాలంటే ప్రతి రోజు వ్యాయామం నడక యోగ చేయాలన్నారు.అలియాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శృతి మాట్లాడుతూ ... ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకోగలమని అన్నారు. పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు వివరిస్తూ చైతన్య పరిచారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ... గత 40 సంవత్సరాలుగా ఆరోగ్య సమస్యలపై క్యాన్సర్, కిడ్నీ, మలేరియా, గుండె, హైపర్ టెన్షన్,చక్కర వ్యాధి,గుట్కా తదితర వ్యాధులపై నిర్విరావంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షల మంది మహిళలు గర్భం లేదా ప్రసవం కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారని అయితే రెండు మిలియన్లకు పైగా పిల్లలు వారి జీవితంలో మొదటి నెలలోనే మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ సేవలందిస్తున్న కటికం రోజా ను సేవా పురస్కారంతో పాటు శాలువా, మెమొంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కోవిడ్ పిరియడ్ లో సేవలు అందించి అందరి మన్ననలు పొందినందుకు రాష్ట్రం నుండి ఒక్కరికే ఈ సేవ రత్న పురస్కారం ప్రదానం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశమని శ్యామ్ రావు ముదిరాజ్, ఫూల్ బాగ్ చెమన్ ప్లేగ్రౌండ్ సీనియర్ సిటిజెన్లు కే. హనుమంత్ రెడ్డి నరేందర్ రెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకుడు బి వై శ్రీకాంత్, జి నవీన్ కుమార్, కిరణ్ చారి, ఆంజనేయులు చారి, ఆసుపత్రికి సిబ్బంది సత్య రాణి ఎం నిర్మల రాణి డి వనిత ఏ గాయత్రి సుమలత వంశీకృష్ణ కే నర్సింగరావు తదితరులు శాలువా పూలమాల తో రోజాను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.


## హెచ్ఎమ్ఎటి లో 'హెూమియో పేస్ట్ 2కే25' బ్రోచర్ ఆవిష్కరణ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ఎమ్ఎటి) ప్రతినిధులు హెూమియో ఫెస్ట్ 2కే25 బ్రోచర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ లోని కార్యాలయంలో గల జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో హెచ్ఎమ్ఎటి అధ్యక్షులు డాక్టర్ గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ దుర్గాప్రసాద్ లు మాట్లాడారు. హెూమియోపతి వైద్య సృష్టి కర్త డా.శామ్యూల్ హానిమన్ 270 వ జయంతిని ఈనెల 30న ఖైరతాబాద్ లోని ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ వేడుకలలో ఒక్కరోజు సైంటిఫిక్ సెషన్ ' హెూమియో ఫెస్ట్ 2కె25'ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లోని అన్ని హెూమియో వైద్య కళాశాలల విద్యార్థులు , పోస్ట్ గ్రాడ్యుయేట్ లు వివిధ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరితో పాటు నగరంలోని ప్రాక్టిషనర్ లు అధికసంఖ్యలో హాజరు కాగలరని కోరారు. ఈ సందర్భంగా అన్ని ప్రముఖ హెూమియో మందుల కంపెనీల ప్రతినిధులను అహ్వానించి వివరాలు తెలియజేశారు. విద్యార్థుల కార్యక్రమాలతో పాటు డా.ఎన్.రామయ్య స్మారక ఉపన్యాసాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఇండోర్ నుండి ప్రముఖ హెూమియో వైద్యుడు డా.వైభవ్ జైన్ ' అగ్రో హెూమియోపతి ' అంశం పై ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ డా.వేణుగోపాల్ గౌరి , ఉపాధ్యక్షులు డా. మధు వారణాశి , డా. మాణిక్ ప్రభు , డా.ఆనంద్ రావు మేన్ని , డా.రాజేశ్రీ షా , సహాయ కార్యదర్శులు డా. ఎన్.యస్. రఘురాం , డా. గణేష్ ఆచార్య ,డా. అన్నపూర్ణ మంతా ,డా. సాయి శృతి , ఆర్గనైజింగ్ కార్యదర్శులు డా. గౌతమ్ రాళ్ళబండి ,డా.చాముండేశ్వరి కె, మెంబర్లు డా. సతీష్ కృష్ణ , అరుణ్ కాంత్ , డా హర్షిత , డా. మహేక్ తదితరులు పాల్గొన్నారు.

# నయనానందకరం సీతారాముల కల్యాణం





హయత్ నగర్, మేజర్ న్యూస్ః శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కల్యాణం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో పూజారులు కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలచివచ్చి కల్యాణతంతును తిలకించి, పరవశించారు.కాలనీల్లో..హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివాలయం, ఇన్ఫర్మేషన్ కాలనీ, సూర్యానగర్ కాలనీ, కుంట్లూర్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో, వీరభద్ర కాలనీ, మన్సూరాబాద్ డివిజన్ శివంహిల్స్ కాలనీ, వీరన్నగుట్ట శిర్డీసాయి నగర్ కాలనీ, ప్రగతి నగర్, నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్, జైపురి కాలనీతో పాటు వివిధ కాలనీల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.హాజరైన ప్రముఖులు..ఆయా డివిజన్ల పరిధిలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలి : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 డివిజన్ చింతల్ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వల్లభయ్ పటేల్ నగర్ నుండి వివేకానంద నగర్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉస్మాషాకీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వివేకానంద నగర్ రేషన్ షాపులో ప్రజకు సన్నబియ్యం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కడుపు తీపి తీరుస్తుందన్నారు. కుల, మత, ప్రాంత, లింగ, ధనిక, పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం చాలా బాధాకరమని అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో సన్నాహక సమావేశం, పాదయాత్రలలో బీజేపీ పార్టీ అసమర్ధత పాలనపై కరపత్రాలను పంపిణీ చేస్తామన్నారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పండరి రావు, మహిళ అధ్యక్షురాలు కమల, మైనారిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ సుల్తాన్, జేమ్స్, టిల్లు, నాగరాజు, అరుణ్, బిల్లా, పృథ్వి, నజీర్, విజయ్, నాగమణి, సరిత, రోజా, చెన్నమ్మ, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో సర్జికల్ గాస్ట్రో - యూరాలజీ, క్యాన్సర్ విభాగాలకు రోబో వైద్యసేవలు - డాక్టర్ గురవారెడ్డి





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : రోబోటిక్ టెక్నాలజీ వల్ల రోగికి మెరుగైన, ఖచ్చితమైన, సేఫ్టీ తో కూడిన శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు అవకాశం, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో ఎక్కడ లేని విధంగా ఆరు రోబోలు అందుబాటులో ఉన్నాయని, నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చిన రోబోటిక్ డావించీ సాయంతో జనరల్ సర్జరీ, గైనకాలజీ, యూరాలజీలతో పాటు క్యాన్సర్ శస్త్ర చికిత్సలను నిర్వహించవచ్చని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ వి గురవారెడ్డి తెలిపారు. సోమవారం బేగంపేట కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో అత్యాధునిక శాస్త్ర చికిత్స రోబోటిక్ దావించిని డాక్టర్ ఏవి గురవారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ మరియు హెడ్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, రోబోటిక్ సర్జన్ డాక్టర్ విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ రోగికి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే డావించి రోబోను అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపారు. ఈ రోబో సాయంతో జిఐ, విపుల్, క్యాన్సర్, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్లు ప్యాంక్రియాటిక్ పైత్య గొట్టాలు, పెద్ద పేగు క్యాన్సర్ ఇలా కడుపు లోపలి భాగంలో ఎక్కడైనా శాస్త్ర చికిత్సలు నిర్వహించవచ్చని తెలిపారు. యూరాలజీ, సర్వైకల్, లాంగ్ అండ్ కార్డియాక్ చికిత్సలో కూడా ఈ రోబో ను ఉపయోగించి నిర్వహించవచ్చని సందర్భంగా డాక్టర్ విమలాకర్ రెడ్డి తెలిపారు. సర్జన్ ఆదేశాల మేరకు రోబో పనిచేస్తుందని తెలిపారు. రోబో సాయంతో నిర్వహించిన ఎర్నియా శాస్త్ర చికిత్స వీడియోను డాక్టర్ విమలాకర్ రెడ్డి ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్డియో థోరాసిక్ సర్జన్ డాక్టర్ పి ఎన్ రావు, యూరాలజిస్ట్ డాక్టర్ నందకుమార్, డాక్టర్ శ్రీహర్ష, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పృథ్వీరాజ్, గైనకాలజిస్ట్ డాక్టర్ హవ్య లతో పాటు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ సి ఓ ఓ సుధాకర్ జాదవ్ తో పాటు హాస్పిటల్ లోని వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీకి చెందిన తొట్ల ప్రకాష్ కుమార్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా 42,000/- నలబై రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరైంది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మంజూరైన నగదు రూ.42,000/-వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెఆర్ కె రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవం




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడు క సోమ వారం కోలాహలంగా జరిగిం ది. మల్కాజి గిరిలోని శ్రీదేవి ఫం క్షన్ హాల్ లో నిర్వహించిన ఈ వేడుకలో నర్సరీ నుండి 9 వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తొలుత గణేశ స్తోత్రంతో ప్రారంభించి, పర్యా వరణ పరిరక్షణ, స్త్రీ విద్య తదితర అంశాలపై ప్రదర్శించిన నాటకాలు, అందరిని ఆలోచింప జేశాయి. గతంలో 10వ తరగతిలో 9.2, 9.8 గ్రేడ్ సాధించిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేసి, వారి తల్లిదండ్రులను శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఛైర్మన్ సంగని రాజు, ఇన్ ఛార్జ్ బుచ్చిరెడ్డి, డైరక్టర్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు, హెచ్ ఎం హారిష్, పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# డివిజన్ అభివృద్ధికి పెద్దపీట

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**





హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ వివిధ కాలనీలకు సంబంధించి అభివృద్ధి పనులకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎంపీ ఈటెల రాజేందర్, ఎంఎల్ సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సహారా రోడ్ వివేకానంద మార్గ వద్ద రూ.530.56 లక్షలతో అభివృద్ధి శంకుస్థాపన చేశారు. ఆయా అనుల వివరాలను కార్పొరేటర్ వెల్లడించారు. రూ.199.50 లక్షలతో సహారా స్టేట్స్ లోని బాక్స్ డ్రైన్ నాలా నిర్మాణ పనులు, సెంట్రల్ బ్యాంక్ కాలనీ శివాలయం రోడ్ లో సీసీ రోడ్, జడ్జస్ కాలనీ సహారా రెండవ గేట్ రోడ్ భారత్ పెట్రోల్ పంప్ లేన్ సిసి రోడ్డు నిర్మాణానికి రూ.86.10 లక్షలు, వివేకానంద నగర్ కాలనీలో రోడ్ నిర్మాణానికి రూ.47.50 లక్షలు, జడ్జస్ కాలనీ ఓపెన్ ప్లేస్ అభివృద్ధి పనులకు రూ.5.56 లక్షలు, కాస్మోపాలిటన్ కాలనీ ఓపెన్ జిమ్ పార్క్ ప్లేస్ బ్యాలెన్స్ అభివృద్ధికి రూ.7.60 లక్షలు, రూ.34.50 లక్షలతో అనిత నగర్ కాలనీ సంక్షేమ భవన ప్రారంభం, రూ.22.00 లక్షలుసీఆర్ ఎన్ క్లేవ్ కాలనీ సంక్షేమ భవన ప్రారంభం, ఎల్లా రెడ్డి కాలనీ సీ. సీ రోడ్ నిర్మానానికి రూ. 39.80 లక్షలు, లక్ష్మీ నగర్ కాలనీలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులు, కామినేని జంక్షన్ అభివృద్ధి పనుల రూ.63 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, బిజెపి అనుబంధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ.. దేశంలోనే ఆదర్శనీయ పథకం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ నెహ్రూనగర్ లోగల రేషన్ షాప్ లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని సోమవారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం అయ్యిందని దేశంలోనే సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ప్రజాప్రభుత్వం అని రాష్ట్రంలో ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఈరోజు ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అనడానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కేఎన్ రాములు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, శ్రీకాంత్, కుమార్, రంజిత్, నాని, ఎల్లదాస్, దస్తగిర్, జగదీశ్, రాకేష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

**-కార్పొరేటర్లు ప్రతిపాదించిన పనులకే మళ్ళీ ఎమ్మెల్యే ప్రతిపాదనలా...? -అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు ఎమ్మెల్యే 'మర్రి' సిద్ధమా...? -కార్పొరేటర్ శ్రవణ్ సూటి ప్రశ్న**



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: డివిజన్ కార్పొరేటర్ గా తాను గతంలో ప్రతిపాదించిన పనులనె మళ్లీ ఎమ్మెల్యే లెటర్ హెడ్ పై జీహెచ్ఎంసీ అధికారులకు ప్రతిపాదించడం బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు చక్కటి తార్కాణమని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ మండిపడ్డారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడు తూ.. మల్కాజిగిరి డివిజన్ కు సంబంధిం చిన వివిధ అభివృద్ధి పనులకు తాను గత నెలలోనే పంపానని తెలిపారు. అవే పను లకు మళ్ళీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేరిట మరో లేఖను సోమవారం బీఆర్ఎస్ నాయకులు, జీహెచ్ ఎంసీ అధికారులకు అందచేయడం, ఈ చర్య ను ఎమ్మెల్యే ప్రోత్సహించడం సిగ్గుచేటని కార్పొరేటర్ విమర్శించారు. తాను గతంలోనే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి నిర్ణయించిన పనులు ప్రతిపాదనలు పంపిం చానని తెలిపారు. నేను ఏ ఏ అభివృద్ధి పను లు ప్రతిపాదించానో సంబంధిత వివరాలను, తమ వారితో మొత్తం లిస్ట్ తెప్పించుకున్న బీఆర్ ఎస్ నాయకులు ( ఎమ్మెల్యే అనుచ రులు ) మళ్ళీ ఈరోజు ఎమ్మెల్యే లెటర్ పాడ్ పైన మక్కికి మక్కి కాపీకొట్టి అందచేశారని వెల్లడించారు. ఒక వేళ డివిజన్ కార్పొరేటర్ గా నేను ఆ పనులకు నిధులు శాంక్షన్స్ చేయిస్తే క్రెడిట్ నాకు రాకుండా బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి కుట్రకు తెరతీశారని తెలిపారు. ఇటువంటి దిగజారుడు రాజకీ యాన్ని మల్కాజిగిరిలోనే ప్రజలు చూస్తున్నా రని, ఇకనైనా వారు తమ పద్ధతి మార్చుకోక పోతే మరోసారి మల్కాజిగిరి డివిజన్ ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెప్పటానికి రెడీగా ఉన్నారని కార్పొరేటర్ హెచ్చరించారు. గత నెలలో తాను జోనల్ కమీషనర్ కు పంపిన లిస్టును, సోమవారం అధికారులకు చేరిన ఎమ్మెల్యే లెటర్ ను ఆయన విలేకరులకు పంపిణీ చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే, ఏడాది కాలంగా ఎమ్మెల్యే నిధులతో చేసిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక నైనా ఈ విషయంలో ఎమ్మెల్యే స్పందించి, తనతో ముఖాముఖీ చర్చకు రావాలని కార్పొరేటర్ శ్రవణ్ సవాల్ విసిరారు.

# వైభవంగా సీతారాముల కల్యాణం...





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పాత మల్కాజి గిరి లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల దైవ కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.కల్యాణ వేడుక ప్రాంగణమంతా సీతారాముల నామ స్మరణతో మార్మోగింది.స్వామి వారి కల్యా ణానికి హజరైన భక్తులకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# గెలీరియా మాల్‌లో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరం







హైదరాబాద్,మేజర్ న్యూస్ : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అందరికీ ఆరోగ్యసేవలు అందుబాటుల ఉండాలన్న ఉద్దేశంతో నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం పంజాగుట్టలోని నెక్స్ట్ గెలిరియా మాల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ శిబిరం కొనసాగింది. మాల్‌కు సుమారు 5 వేల మంది వరకు రాగా.. వారిలో 450 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని నిపుణులైన వైద్యుల సేవలు వినియోగించుకు న్నారు. ఇందులో ప్రధానంగా బరువు, ఎత్తు, రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్, హెమోగ్లోబిన్, కంటి పరీక్ష, వైద్యుల సూచన మేరకు ఈసీజీ, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజిషియన్లు డాక్టర్ సమీర, డాక్టర్ లావణ్య, కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ ఇందులో పాల్గొని తమ సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ దేవానంద్ మాట్లాడుతూ,ఆరోగ్యకరమైన ప్రారంభంతో భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుందన్నది ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం థీమ్. ఇందుకు తగినట్లుగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే భవిష్యత్తు బాగుంటుంది. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండానే చాలామందికి అధిక రక్తపోటు, మధుమేహం లాంటి సమస్యలు ఉంటున్నాయి. వాటివల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రతి ఒక్కరూ కనీసం ఏడాదికోసారి సమగ్ర వైద్య పరీక్షలు చేయించుకోవాలి. అప్పుడే వాటి విషయం తెలుస్తుంది. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి లో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులు, అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నాయి. వీటిని అందరూ ఉపయోగించుకుని తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని తెలిపారు.


# ప్రజలందరికీ సీతారాములోరి అనుగ్రహం ఉండాలి : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ హనుమాన్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం వారి ఆహ్వానం మేరకు సీతారాము ల కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ హజరై ఉత్సవ కమిటీ నిర్వాహకు లకు, భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రజలందరికీ సీతారాముల వారి అనుగ్రహం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామ నవమి శోభయాత్ర.....భారీగా తరలివచ్చిన భక్తులు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా సీతారాంబాగ్ దేవాలయంనుంచి భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి శోభయాత్ర కార్యక్రమం ఆదివారం ఉదయం ప్రారంభం అయి, రాత్రి ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠి, ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, కరోడిమల్,శ్రీరామ్ వ్యాస్,మహేందర్ వ్యాస్,నర్సింహా, కె.వేంకటేశ్ తదితరుల సమక్షంలో శోభయాత్ర ఘనంగా జరిగింది. ఈ శోభయాత్ర సీతారాంబాగ్‌నుంచి ప్రారంభంఅయి బోయిగూడ కమాన్,మంగళ్‌హాట్,దూల్‌పేట్,జాలీ హనుమాన్,పురానాపూల్,జుమ్మెరాత్‌బజార్, చుడిబజార్,బేగంబజార్ క్షత్రీ,కిరాణ మర్చంట్ మార్కెట్,బర్తన్‌బజార్,సిద్దిఅంబర్‌బజార్,శంకర్ షేర్ హోటల్,గౌలిగూడ చమన్,గురుద్వారా,రాంమందిర్,పుత్లీబౌలి,కోఠి,ఆంధ్ర బ్యాంక్ ఉమెన్స్ కాలేజీ,నుంచి ధర్మ సభకు రాత్రి చేరుకుంది. ఈ సందర్భంగా అడుగడుగునా పలు స్వచ్ఛంధ సంస్థలవారు ప్రత్యేకంగా భక్తులు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ యాత్రలో స్థానిక పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సి.సి.ఎస్.,లా అండ్ ఆర్డర్,ఆర్మ్‌డ్ పోలీసులు,ర్యాపిడ్ యాక్షన్ పోలీసులు, షీ టీమ్ పోలీసులు, పెద్ద సంఖ్యలో పోలీసు బందోబస్తులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ప్రత్యేకంగా తన కార్యాలయంలోగల కమాండ్ కంట్రోల్ బిల్డింగ్‌నుంచి శ్రీరామ నవమి శోభయాత్రను పోలీసు ఉన్నతాధికారులతోకల్సి సి.సి.కెమెరాలనంచి శాంతిభద్రతలను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో ముగిసినందుకు,అందుకు ఎంతో సహకారం అందించిన నిర్వాహకులకు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు,స్వచ్ఛంధ సంస్థలకు,ఆదనపు పోలీసు బలగాలకు,నగర పోలీసు అధికార సిబ్బంది అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు.

# సోనాలికా 14.8% దేశీయ వృద్ధితో 1,53,764 మొత్తం ట్రాక్టర్ అమ్మకాలను సాధించింది



మాదాపూర్ ,మేజర్ న్యూస్ : FY25లో సోనాలికా ట్రాక్టర్స్ 1,53,764 యూనిట్లతో అత్యధిక వార్షిక ట్రాక్టర్ అమ్మకాలను సాధించింది, ఇది 14.8% మార్కెట్ వాటాతో రికార్డు స్థాయిలో ఉంది. భారతదేశపు నంబర్ వన్ ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ భారత వ్యవసాయ పర్యావరణ వ్యవస్థను వ్యవసాయ యాంత్రీకరణ వైపు నడిపించడంలో 18-32 హెచ్పిలో విస్తృతమైన హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణితో రైతుల జీవితాలను సంతోషంగా మార్చడంలో గర్వంగా ఉంది. 2025 ఆర్థిక సంవత్సరం చివరి దశకు చేరుకున్న సోనాలికా ట్రాక్టర్స్ ఫిబ్రవరి మొత్తం మార్కెట్ వాటా 14.8% పరిశ్రమలో అత్యధిక మార్కెట్ వాటాను సాధించినందుకు సంతోషంగా ఉంది. ఇది ఫిబ్రవరి'25 లో 1,53,764 మొత్తం ట్రాక్టర్ అమ్మకాల యొక్క బలమైన పనితీరును కలిగి ఉంది, ఇది కంపెనీ యొక్క 2023 ఆర్థిక సంవత్సరం మొత్తం ట్రాక్టర్ అమ్మకాల 1,53,764 పనితీరు కంటే 6.2% ఎక్కువ. పరిశ్రమ మొత్తం అమ్మకాలతో పోరాడుతున్నప్పటికీ, సోనాలికా పరిశ్రమ పనితీరులో ముందంజలో కొనసాగుతోంది ట్రాక్టర్ పరిశ్రమలో వృద్ధి చెందుతున్న ఏకైక ప్రముఖ బ్రాండ్ గా మారింది.భారతదేశంలోని టాప్ 500 అతిపెద్ద కంపెనీలలో 237వ స్థానాన్ని పొందింది.

# ఎస్సీ,ఎస్టీ ప్రొఫెసర్లపై అసత్య ఆరోపణలు బాధాకరం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: గత సంవత్సరం జూన్ లో ప్రముఖ యూనివర్సిటీ లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అయిన ఒక మహిళా ప్రొఫెసర్ నాగరత్నం ద్వారా జరిగిన అవకతవకలతో ఆమెను ఆ స్థానం నుండి తొలగిస్తూ అప్పటి ఇన్చార్జ్ వైస్ ఛాన్సర్ బాలకృష్ణారెడ్డి విచారణకు కమిటీని నియమించడం జరిగింది అని గిరిజన శక్తి నాయకుడు శరత్ నాయక్ తెలియజేశారు. సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో గిరిజన శక్తి, పలు గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఇన్చార్జ్ వైస్ ఛాన్సర్ బాలకృష్ణారెడ్డి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ నాగరత్నం పై చర్యలు తీసుకుని కమిటీ వేసినాక ఆ కమిటీ నివేదికను బహిర్గత పరచకుండానే కొత్తగా వచ్చిన వైస్ ఛాన్సర్ కిషన్ రెడ్డి తిరిగి ఆమెను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్గా అదే స్థానంలో నియమించడం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. అలాగే ప్రజా ప్రతినిధి స్థానంలో ఉన్న ఒక యూట్యూబ్ న్యూస్ ఛానల్ అధినేత తప్పుడు అవగాహనతో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ చేతిలో ఎలాంటి పాస్ కీస్ ఉండవని చెప్పడం అలాగే దానికి కొనసాగింపుగా ఆ పాస్ కీస్ అన్ని డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ చేతిలో ఉంటాయంటూ చెప్పడం ద్వారా ఆ స్థానాలలో ఉన్న ఎస్టీ,ఎస్సీ ప్రొఫెసర్లను ప్రక్కకు పెట్టడంతో వారికి తీవ్ర అన్యాయం జరిగింది అని అన్నారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని కమిటీ నివేదికను బహిర్గతపరిచి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ నాగరత్నంపై చర్యలు తీసుకోవాలని అలాగే సదరు యూట్యూబ్ న్యూస్ ఛానల్ అధినేత అవగాహన రాహిత్యం వలన అన్యాయం జరిగిన ఎస్సీ, ఎస్టీ ప్రొఫెసర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలుగా యూనివర్సిటీని ముట్టడించడంతో పాటు ధర్నాలు,రాస్తారోకాలు చేస్తామని హెచ్చరించారు.



ప్రతి బూత్ లో తప్పకుండా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేయాలి. శ్రీనగర్ కాలనీ బూత్ 230 లో నిర్వహించిన కార్యక్రమం లో అల్గొన్న డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంతలక్ష్మి